# కరెంట్ అఫైర్స్

## జాతీయం

**1.** కింది అంశాల్లో సరైనవి ఏవి?

ఎ) రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ దంపతులు 2019 సార్వత్రిక ఎన్నికల్లో 6వ దశలో జరిగిన పోలింగ్‌లో మే 12న దిల్లీలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

బి) ఎన్నికల్లో ఓటు వేసిన నాలుగో రాష్ట్రపతిగా రామ్‌నాథ్ కోవింద్ రికార్డులకెక్కారు

సి) భారత రాష్ట్రపతులు చాలాకాలం పాటు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు విముఖత చూపారు. ఎన్నికల్లో ఓటు వేస్తే ఏదో ఓ పార్టీ వైపు మొగ్గు చూపించినట్లు అవుతుందన్నది వారి భావన. తొమ్మిదో దశకం చివరిలో నాటి రాష్ట్రపతి కె.ఆర్.నారాయణన్ ఈ సంప్రదాయాన్ని మార్చారు. 1998 ఫిబ్రవరిలో జరిగిన లోక్‌సభ మధ్యంతర ఎన్నికల్లో ఆయన సతీసమేతంగా తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.

డి) ఏపీజే అబ్దుల్ కలాం 2004 లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేశారు. అనంతరం ప్రతిభా పాటిల్ 2009లో సార్వత్రిక ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకున్నారు. ప్రణబ్ ముఖర్జీ 2014 లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేయలేదు.

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) ఎ, బి, సి మాత్రమే 4) అన్నీ

**2.** అచ్చం విమానాన్ని తలపించే హైస్పీడ్ డ్రోన్ 'అభ్యాస్'ను రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) 2019 మే 13న ఎక్కడి నుంచి విజయవంతంగా పరీక్షించింది? (దీన్నే HEAT - హైస్పీడ్ ఎక్స్‌పాండబుల్ ఏరియల్ టార్గెట్‌గా వ్యవహరిస్తారు. ఆటో పైలట్ వ్యవస్థ సాయంతో అభ్యాస్ ముందుకు దూసుకెళుతుంది. ఇందులో చిన్న గ్యాస్ టర్బైన్ ఇంజిన్లతోపాటు దేశీయంగా అభివృద్ధి చేసిన ఎంఈఎంఎస్ నేవిగేషన్ వ్యవస్థను డీఆర్‌డీఓ శాస్త్రవేత్తలు వినియోగించారు).

1) శ్రీహరికోట, ఆంధ్రప్రదేశ్ 2) పోఖ్రాన్, రాజస్థాన్

3) చాందీపూర్, ఒడిశా 4) అహ్మదాబాద్, గుజరాత్

**3.** నూతన కేంద్ర మంత్రులు - శాఖలను సరిగా జతపరచండి.

| | |
|---|---|
| ఎ) అమిత్‌షా | i) రక్షణ శాఖ |
| బి) రాజ్‌నాథ్ సింగ్ | ii) హోంశాఖ |
| సి) నిర్మలా సీతారామన్ | iii) విదేశీ వ్యవహారాలు |
| డి) సుబ్రహ్మణ్యం జయశంకర్ | iv) ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాలు |

1) ఎ-i, బి-ii, సి-iii, డి-iv 2) ఎ-ii, బి-i, సి-iii, డి-iv

3) ఎ-ii, బి-i, సి-iv, డి-iii 4) ఎ-iv, బి-iii, సి-ii, డి-i

**సమాధానాలు:** 1-4; 2-3; 3-3.

## అంతర్జాతీయం

**1.** కిందివారిలో ఏ దేశాధ్యక్షుడు జూడో, ఐస్ హాకీల్లో ప్రావీణ్యం కలిగి ఉన్నారు?

1) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

2) రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్

3) దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా

4) పై ముగ్గురూ


www.eenadupratibha.net

**2.** ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించాలన్న ఐక్యరాజ్య సమితి ఒప్పందంపై ఇటీవల ఎన్ని దేశాలు సంతకం చేశాయి? (2019 మేలో జెనీవాలో ప్లాస్టిక్ వ్యర్థాలు, విష పదార్థాలు, హానికారక రసాయనాలను నియంత్రించే మార్గాలపై ఐరాస ఆధ్వర్యంలో ఈ సదస్సు జరిగింది. ప్లాస్టిక్ వ్యర్థాలను సరిహద్దులు దాటించరాదు అంటున్న ఈ ఒప్పందంపై కూడా ఆ దేశాలు సంతకాలు చేశాయి. అమెరికా ఈ ఒప్పందంపై సంతకం చేయలేదు)

1) 156 2) 166 3) 176 4) 186

**3.** 2019 మే 13న అమెరికాలోని కాలిఫోర్నియాలో మరణించిన హాలీవుడ్ దిగ్గజ నటి, గాయని ఎవరు? (ఈమె వయసు 97 సంవత్సరాలు. జంతు పరిరక్షణ కోసం ఆమె తన పేరిట ఓ స్వచ్ఛంద సంస్థను కూడా ఏర్పాటుచేశారు.)

1) అమీ వైన్ హౌస్ 2) బ్రిటానీ మర్ఫీ 3) డోరిస్ డే 4) విట్నీ హోస్టన్

**4.** సాగర గర్భంలో అత్యంత లోతైన ప్రదేశానికి డైవింగ్ ద్వారా వెళ్లిన సాహసిగా సరికొత్త రికార్డు సృష్టించిన విక్టర్ వెస్కోవో ఏ దేశస్థుడు? (పసిఫిక్ మహాసముద్రంలో అత్యంత లోతైన ప్రదేశంగా గుర్తింపు పొందిన మేరియానా ట్రెంచ్‌లో ఈయన ఐదుసార్లు డైవింగ్ ద్వారా 35,853 అడుగుల లోతుకు వెళ్లి రికార్డు సృష్టించారు. ఇంతవరకూ ఈ రికార్డు ప్రఖ్యాత హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూన్ పేరిట ఉంది. ఈయన 2012లో 35,787 అడుగుల లోతు వరకు వెళ్లారు.)

1) అమెరికా 2) స్వీడన్ 3) ఫ్రాన్స్ 4) రష్యా

**5.** ఎవరెస్ట్‌ను అత్యధికసార్లు అధిరోహించిన పర్వతారోహకుడిగా నేపాల్‌కు చెందిన కమి రీటా షెర్పా 2019 మేలో రికార్డు సృష్టించారు. ఈయన ఎన్నోసారి ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి ఈ ఘనత సాధించాడు?

1) 21వ 2) 22వ 3) 23వ 4) 24వ

**6.** ఎల్‌జీబీటీ, స్వలింగ సంపర్కుల మధ్య వివాహాలకు చట్టబద్ధమైన ఆమోదం తెలిపిన తొలి ఆసియా దేశంగా ఏ దేశం చరిత్ర పుటలకెక్కింది? (సంబంధిత బిల్లుకు ఆ దేశ పార్లమెంటు 2019 మే 17న ఆమోదం తెలిపింది. మే 24 నుంచి ఈ చట్టం అమల్లోకి వచ్చింది)

1) తైవాన్ 2) వియత్నాం 3) థాయ్‌లాండ్ 4) మంగోలియా

**సమాధానాలు:** 1-2; 2-4; 3-3; 4-1; 5-3; 6-1.

## రాష్ట్రీయం

**1.** తెలంగాణ హైకోర్టు తొలి మహిళా అదనపు న్యాయమూర్తిగా 2019 మే 15న ఎవరు బాధ్యతలు స్వీకరించారు?

1) జస్టిస్ దేవరకొండ సునీత 2) జస్టిస్ తేలప్రోలు రజని
3) జస్టిస్ గండికోట శ్రీదేవి 4) జస్టిస్ కొంగర విజయలక్ష్మి

**2.** ఏ నగరంలోని జాతీయ అణు ఖనిజ అన్వేషణ, పరిశోధన సంస్థ (ఏఎండీ) 70 వసంతాల ఉత్సవాలను 2019 మే 16న నిర్వహించారు?

1) హైదరాబాద్ 2) విశాఖపట్టణం 3) బెంగళూరు 4) తిరువనంతపురం

**3.** ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న పాఠశాలల మధ్యాహ్న భోజన పథకానికి కొత్తగా ఏ పేరు పెట్టారు?

1) వైఎస్ఆర్ అమ్మఒడి 2) వైఎస్ఆర్ అక్షయపాత్ర
3) వైఎస్ఆర్ అన్నదాత 4) వైఎస్ఆర్ విద్యాప్రదాత

**4.** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్ర ప్రదేశ్‌లో ఇప్పటివరకూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినవారిలో అత్యంత పిన్న వయస్కులు ఎవరు? (దేశ వ్యాప్తంగా చూస్తే అసోం ముఖ్యమంత్రిగా పనిచేసిన ప్రఫుల్లకుమార్ మహంత 1985లో అత్యంత పిన్న వయసు (33 ఏళ్ల)లోనే సీఎం అయ్యారు)

1) దామోదరం సంజీవయ్య 2) నారా చంద్రబాబు నాయుడు
3) నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి 4) వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

**సమాధానాలు:** 1-3; 2-1; 3-2; 4-1.

www.eenadupratibha.net

## ఇతరాలు

**1.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 12వ సీజన్ విజేతగా ముంబయి ఇండియన్స్ నిలిచింది. ముంబయి ఇండియన్స్‌కు ఇది నాలుగో ఐపీఎల్ టైటిల్. 2013, 2015, 2017ల్లో కూడా ముంబయి ఇండియన్స్ విజేతగా నిలిచింది.

బి) ఐపీఎల్ 12వ సీజన్‌లో అత్యధికంగా 692 పరుగులు చేసిన డేవిడ్ వార్నర్ (హైదరాబాద్ సన్‌రైజర్స్) ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్నాడు.

సి) ఐపీఎల్ 12వ సీజన్‌లో అత్యధికంగా 26 వికెట్లు తీసిన ఇమ్రాన్ తాహిర్ (చెన్నై సూపర్‌కింగ్స్) పర్పుల్ క్యాప్ నెగ్గాడు. ఆరెంజ్ క్యాప్, పర్పుల్ క్యాప్ విజేతలకు రూ.10 లక్షల చొప్పున ప్రైజ్‌మనీ లభించింది.

డి) ఐపీఎల్ చరిత్రలో ఐదు టైటిల్స్ విజయాల్లో పాలుపంచుకున్న ఏకైక ప్లేయర్ రోహిత్ శర్మ. 2009లో హైదరాబాద్ డెక్కన్ ఛార్జర్స్ జట్టులో రోహిత్ సభ్యుడిగా ఉండగా 2013, 2015, 2017, 2019లలో ముంబయి జట్టుకు సారథ్యం వహించాడు.

1) ఎ మాత్రమే 2) ఎ, బి, సి మాత్రమే 3) ఎ, డి మాత్రమే 4) అన్నీ

**2.** దేశీయ కార్పొరేట్ దిగ్గజం ఐటీసీ నూతన ఛైర్మన్‌గా ఎవరు పదోన్నతి పొందారు? (ఈయన ప్రస్తుతం సంస్థకు మేనేజింగ్ డైరెక్టరుగా ఉన్నారు. ఇటీవల మరణించిన వై.సి.దేవేశ్వర్ స్థానంలో నూతన ఛైర్మన్‌గా ఎంపికయ్యారు. ఇకపై ఐటీసీ సీఎండీగా వ్యవహరిస్తారు.)

1) వివేక్ దూబే 2) సంజీవ్ పురి 3) అజయ్ చౌహాన్ 4) విక్రాంత్ శర్మ

**3.** కిందివాటిలో ఏ సంస్థ రిజిస్ట్రేషన్‌ను కేంద్ర హోంశాఖ ఇటీవల రద్దుచేసింది?

1) ఇన్ఫోసిస్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవాసంస్థ

2) రిలయన్స్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవాసంస్థ

3) టాటా ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ

4) విప్రో ఫౌండేషన్ స్వచ్ఛంద సేవాసంస్థ

**4.** వ్యవసాయం, గ్రామీణ ప్రాంతాలపై దృష్టి సారించే స్టార్టప్‌లకు ఈక్విటీ రూపంలో మద్దతు అందించేందుకుగాను ఎంత మొత్తంతో క్యాపిటల్ ఫండ్‌ను ఇటీవల నాబార్డ్ ప్రారంభించింది?

1) రూ.700 కోట్లు 2) రూ.1000 కోట్లు 3) రూ.1200 కోట్లు 4) రూ.1500 కోట్లు

**5.** చట్ట వ్యతిరేక కార్యకలాపాల (నిరోధక) చట్టం, 1967 ప్రకారం 'లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్‌టీటీఈ)' పై నిషేధాన్ని ఎంతకాలం పాటు పొడిగిస్తున్నట్లు ఇటీవల కేంద్రం ప్రకటించింది? (1991లో రాజీవ్‌గాంధీ దారుణ హత్య తర్వాత ఎల్‌టీటీఈని భారత్ నిషేధించింది.)

1) రెండేళ్లు 2) మూడేళ్లు 3) నాలుగేళ్లు 4) ఐదేళ్లు

**సమాధానాలు:** 1-4; 2-2; 3-1; 4-1; 5-4.

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**

www.eenadupratibha.net